పారిశుద్ధ్య కార్మికురాలు జయమ్మకు రాష్ట్రపతి ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు నగరపాలక సంస్థ భూగర్భ డ్రైనేజీ పారిశుద్ధ్య కార్మికురాలు వనపర్తి. జయమ్మకు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయం వేడుకలలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రిక ఆమె అందుకున్నారు. ఆహ్వాన పత్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజచేతుల మీదుగా ఆయన చాంబర్లోజయమ్మమంగళవారంఅందుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. పథకం లబ్ధిదారునిగా జయమ్మ సెప్టిక్ ట్యాంక్ వాహనానికి యజమానిగా ఉంటూ, స్వయం కృషితో విధులు నిర్వహించడాన్నిగుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని కల్పించిందని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పనులను మానవ రహితంగా, వాహనాల ద్వారా నిర్వహిస్తూ, పారిశుద్ధ్య కార్మికులను ఆయా వాహనాలకు యజమానులుగా అవకాశాన్ని కల్పించడం మంచి ఫలితాలను రాబట్టిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 26వ తేదీనగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి భవన్‌లో అందించనున్న విందులో పాల్గొనే గొప్ప అవకాశాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కార్మికురాలు జయమ్మ సాధించడం అందరికీ ఆదర్శనీయమని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 8, జనవరి -2025 4 పేజీలు

సంక్రాంతికి కోడిపందాలు లేకుండా చర్యలు -కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా కోడిపందాలు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు చాంబర్‌లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతుహింస నివారణ చట్టం అమలుపై ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించడం నేరమన్నారు. కోడిపందాలు జరగకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి కోడిపందాలు నిర్వహించకుండా చూడాలన్నారు. ఈకమిటీల్లో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సభ్యులుగావుండి గ్రామాల్లో కోడిపందాలు,ఇతర ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలుచేపట్టాలన్నారు. నిబంధనలనుఅతిక్రమించినవారిపై కేసులునమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏఎస్పీ సౌజన్య, డిఎఫ్ఓ మహబూబ్‌బాషా, జడ్పీ సీఈవో విద్యారమ,డిపివో శ్రీధర్‌రెడ్డి, ఏడి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికే ప్రాధాన్యత :సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండే గిరిజనుల అభివృద్ధికి నా తొలి ప్రాధాన్యత ఉంటుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పైనాపురం చిన్న గిరిజన కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక నీసం గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించకుండా సచివాలయ ఉద్యోగులు ఏం చేస్తున్నట్లు అని వారి పై ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలోనూ గిరిజనుల సమస్యల పరిష్కారంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. గిరిజన బిడ్డలు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కనీస అవసరమైన ఆధార్ కార్డులు లేక గిరిజనులు రేషన్ కార్డులతో పాటు ఇతర సంక్షేమ పథకాలు పొందలేక పోయారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక నేను గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది అని తెలిపారు. ఒక్క పైనాపురం పంచాయతీలో 70 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించడంతో పాటు 80 మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించాం, 17 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. 43 మందికి అర్హత ఉన్నా ఓటు హక్కు లేదన్నారు. 35 మందికి రేషన్ కార్డులు లేవని తెలిపారు. అందువల్ల18 మంది పింఛన్ పొందలేకపోతున్నారు అన్నారు. సమాజంలో ప్రత్యేకంగా గిరిజనులే అన్యాయానికి గురవుతుండటం దురదృష్టకరం, బాధాకరమన్నారు. 12 మంది ఉద్యోగులతో గ్రామంలోనే సచివాలయం ఉండటంతో పాటు మండల స్థాయిలో అధికారులు ఉన్నా పేదల కనీస అవసరాలు తీర్చలేకపోడం సరికాదన్నారు. గిరిజనుల అవసరాలు తీర్చలేని సచివాలయాలు ఎందుకన్నారు. జిల్లాస్థాయిలో గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. మేం ఇటీవలే సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించామన్నారు. ఆధార్ కార్డులు నమోదు చేయించామన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటిని వేసిన స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వడం, బాత్రూంలను సైతం నిర్మించి ఇస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. అనంతరం సంక్రాంతి సంద ర్భంగా ఆయన దత్తత గిరిజన కాలనీ కావడంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తీపి కూడా నాయకులు చిన్న బాబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ కావలి విజయ్ కుమార్, స్థానిక నాయకులు పట్టపు శోభన్, పట్టపు రమేష్, పెదకాల కాంతారావు, సీనయ్య, పైనాపురం, ముసునూరు వారి పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు ముసునూరు రామ్మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి వివిధ శాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సాధికారతకు విద్య ముఖ్య సాధనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా కిషోరి వికాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కర రావు, విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య ముఖ్య సాధనం. క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం ద్వారా సమాజంలో అగ్రస్థానాన్ని సాధించగలరు. బాల్య వివాహాలు కేవలం వ్యక్తుల జీవితాలను ప్రభావితం చేయడమే కాదు, సమాజ ప్రగతిని కూడా అడ్డుకుంటాయి. .రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత తన ప్రసంగంలో బాల్య వివాహాల నివారణ కోసం యువతుల చైతన్యంతో పాటు సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలి. ఇది పిల్లల హక్కులను కాపాడే ఒక కీలకమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుజా ఎస్ నాయర్, పరిక్షల నియంత్రణ అధికారి ఆర్. మధుమతి,యన్ఎస్ఎస్ సమ న్వయ కర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం,యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి వి సుబ్బా రెడ్డి, జిల్లా బాలల సంరక్షణాధికారి బి.సురేష్,ఎసిడి పిఓ అనురాధ, పిడిఐ సిడిఎస్ సుశీలదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమాలే టిడిపి అజెండా : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం పంచాయతి పరిధిలోని సాలుచింతల సెంటర్ మసీదు వీధిలో 8 లక్షల 50 వేల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును ఆమె శంఖుస్థాపన చేశారు. అనంతరం వివిధ సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం సంక్షేమమే లక్ష్యంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ గార్లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటకం రాకుండా సంక్షేమ పథకాలు అమలు చేసే సామర్థ్యం చంద్రబాబు నాయుడు గారికే వుందన్నారు. అప్పుల భారంతో అస్తవ్యస్తమైన రాష్ట ఆర్థిక పరిస్థితి యిప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి కూడా నోచుకోని గుంతల రోడ్ల దుస్థితి సంక్రాంతి నాటికి మెరుగవుతుందన్నారు. 12 కోట్ల 50 లక్షలు వెచ్చించి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే అభివృద్ధి పనుల నిర్మాణ కార్యకలాపాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులను పార్టీ క్యాడర్ పర్యేక్షిస్తూ మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మీదేనని ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. నెల్లూరు జిల్లాకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ రాకతో వేల సంఖ్యలో యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బిపిసిఎల్ లాంటి భారీ పరిశ్రమ నెల్లూరు జిలాకు వచ్చేందుకు సహకరించిన ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, పోతిరెడ్డి పాళెం సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, ఎంపిపి తుమ్మల పార్వతి, జెడ్పిటిసి కవరగిరి శ్రీలత, మండల టిడిపిఅధ్యక్షులు ఇంతామల్లారెడ్డి, సీనియర్ నేతలు అశోక్ రెడ్డి, శివారెడ్డి, లక్ష్మి నరసారెడ్డి పాల్గొన్నారు.

ఎన్జిటి కమిటీ పరిశీలన

విశాలాంధ్ర-ముత్తుకూరు :భూగర్భ జలాలను కొందరు అనుమతులు లేకుండా పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారని ముత్తుకూరు మండలం చలివేంద్రం కు చెందిన శ్రీరాములు వెంకటేశ్వర్లు నేషనల్ గ్రీన్ ట్రిపునలకు ఫిర్యాదు చేయడంతో ఎన్జిటి కమిటీ మల్లూరు వద్ద ఉన్న బోర్లను, పంటపాలెం వద్ద వేసి ఉన్న బోర్లను పరిశీలించడం జరిగింది. మంగళవారం నేషనల్ కమిటీ మండలంలోని మల్లూరు పంచాయతీ పరిధిలో వేసి ఉన్న అక్రమ బోర్లను వేసి కృష్ణపట్నం పోర్టుకు ట్యాంకర్ల ద్వారా తరలించడంను పరిశీలించడం జరిగింది, అలాగే పంటపాలెం పంచాయతీ పరిధిలో చేసి ఉన్న పలుచోట్ల వేసిన బోర్లను కూడా పరిశీలించారు. అనంతరం సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ విశాఖకు చెందిన అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గ్రౌండ్ వాటర్ అక్రమంగా బోర్లు వేసి తరలిస్తున్నారంటూ ఎస్ వెంకటేశ్వర్లు నేషనల్ గ్రీన్ ట్రిపునలకు ఫిర్యాదు చేయడంతో తాము క్రింది స్థాయిలో పరిశీలించే నిమిత్తం రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కమిటీకి నోడల్ అధికారిగా జిల్లా కలెక్టర్ ఉంటారని అయితే ఆయన బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయారని, ప్రస్తుత పొల్యూషన్ బోర్డ్ అధికారి అశోక్, అదనపు కలెక్టర్లు మాత్రమే రావడం జరిగింది అన్నారు. తాము బోర్లను పరిశీలించడం జరిగిందని, పిడిషనల్ తో కలిసి పరిశీలించమన్నారు. గ్రౌండ్ వాటర్ కోసం వేసిన బోర్లను చూడడం జరిగిందన్నారు. అయితే తర్వాత వేసిన వారిని తాము ఇంట్రాగెట్ చేయడం జరుగుతుందని వారు అనుమతి తీసుకుని బోర్లు వేశారా, లేదా అన్న విషయాలను ఇంట్రాగేషన్ ద్వారా తెలుసుకుంటామన్నారు. చెన్నై ప్రిన్సిపల్ బెంచ్‌కు జిల్లా కలెక్టర్ అనుమతితో నివేదికను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పిటిషనర్ శ్రీరాములు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్న ఆవేదనతోనే పర్యావరణ పరిరక్షణ కోసంగా తాము పిటిషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఇక్కడకు అధికారులు రావడం జరిగిందని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అధికారయంత్రాంగం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :దశాబ్దాలుగా ప్రజల పక్షాన అలుపెరగని అక్షర సేద్యం చేస్తూ ప్రతి క్షణం ప్రజల పక్షవిశాలాంధ్ర భవిష్యత్తులో ఇదే విధంగా ప్రజల పక్షాన నిలబడాలి డి.ఎస్.పి సుబ్రహ్మణ్యం మరియు ఆర్టీఓ వెంకట నాగలక్ష్మి ఆకాంక్షిం చారు.స్థానిక డి.ఎస్.పి ఆర్టీఓ కార్యాలయంలో కందుకూరు విశాలాంధ్ర రిపోర్టర్ బి. మాల్యాద్రి విశాలాంధ్ర పత్రి కకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంస్థతో కలిసి ప్రచురించగా స్థానిక డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి సుబ్రహ్మణ్యం, ఆర్టీఓ మంగళ వారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ దశాబ్దాలుగా నిరంతరం సమాజ చైతన్యం కోసం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసు కొచ్చేందుకు నిరంతరం అక్షర ఆయుధంతో సేద్యం చేస్తున్న విశాలాంధ్ర పత్రిక భవిష్యత్తులో సైతం ప్రజల పక్షాన నిలబడుతుందని నిరంతరం సమాజం కోసం శ్రమిస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు, సిపిఐ నాయకులు ఆనందమోహన్, ఉప్పు టూరు మాధవరావు, మీడియా ప్రతినిధులు జీ.రాము, చంద్రమౌళి,కృష్ణ, ఉలవపాడు విశాలాంధ్ర విలేఖరి నరేష్, గుడ్లూరు విశాలాంధ్ర విలేకరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీహంస జిల్లా, తాలుకా క్యాలెండర్స్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ.డాక్టర్ సుజాతచే ఏపీ హంస జిల్లా, తాలుకా క్యాలెండర్స్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా పిపి యూనిట్ నెల్లూరు నందు మెడికల్ ఆఫీసర్ ఏవో డాక్టర్ వై వెంకటేశ్వర్లు చే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా ట్రెజరర్ మజారుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు కె. సహనా, వి.మురళీకృష్ణ, బి.నాగ రాజమ్మ, జాయింట్ సెక్రెటరీ టీవీ. ఉషా రాణి,నెల్లూరు రూరల్ యూనిట్ వైస్ ప్రెసిడెంట్స్ గౌస్ బాషా, పృథ్వి, రమేష్ పలువురు ఏపీ హంస నాయకులు పాల్గొన్నారులి డిఎంహెచ్ఓ డాక్టర్ సుజాతకి ఏవో డాక్టర్ వై వెంకటేశ్వర్లుకి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జిల్లా సెక్రెటరీ కమల్ కిరణ్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

మంత్రినారాయణపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:నెల్లూరు రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్ పదవికి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. నెల్లూరు డిఆర్ ఉత్తమ్ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని మంత్రి పొంగూరు నారాయణ రెడ్ క్రాస్ లో రాజకీయ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి నారాయణ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.రెడ్ క్రాస్ లో తలపెట్టినటువంటి అభివృద్ధి పనులు అన్నీ కూడా పూర్తి చేస్తానని తాను రెడ్రాస్ లో సేవ చేసేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అయితే రెడ్ క్రాస్ లో ఎటువంటి రాజకీయాలు గుడి పెట్టవద్దని ఈ సందర్భంగా మంత్రి నారాయణను చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడే ఫర్టిలైజర్ షాప్స్ సీజ్ చేయండి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అధిక దిగుబడి సాధించేందుకై ఆధునిక పంట సాగు పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో ఆమె వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.క్రాప్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేసుకొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. రైతులకు అందుబాటులో వుంటూ పంట సాగుకు సంబంధించి సూచనలు సలహాలు యివ్వవలసిందిగా సూచించారు. ఆయకట్టు పరిధిలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. చాలా చోట్ల రైతులకు యూరియా అందుబాటులో లేదని మీడియాలోతరచూ వార్తలు వస్తున్నాయి.కోవూరు ప్రాంత రైతాంగ అవసరాలను దృష్టిలో వుంచుకొని యూరియా కొరత రాకుండా చూడాలన్నారు. ఫర్టిలైజర్ షాప్ లను నిరంతరం తనిఖీలు చేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు ఇతర పనిముట్లు అందించేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా ఎరువులు, విత్తనాలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత షాపులలో ఆకస్మిక తనిఖీలు చేసి వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో వ్యవసాయ పరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి వార్షిక వృద్ధి రేటు 15 శాతం లక్ష్యానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మండలానికో డ్రోన్ పథకంలో సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన వున్న అర్హులైన రైతులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు వ్యవసాయ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారులు పి సత్యవతి, నర్సోజి రావు, లతో పాటు మండల వ్యవసాయ అధికారులు రాజకుమార్, సుజాత, ఇంద్రావతి, లక్ష్మి, క్రిష్ణయ్య ,సురేందర్ రెడ్డి రాఘవేంద్ర రెడ్లు పాల్గొన్నారు.

ఎలుకల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు:పంట పొలాల్లో పంటకు నష్టం జరగకుండా ఎలుకలను నివారించేందుకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం మంగళవారం మండలంలోని తాళ్లపూడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జోత్స్నారాణి తెలిపారు. ఈ సామూహిక ఎలుకల నివారణ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందుకూరుపేట ఏడిఏ రాజకుమార్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం గురించి వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎలుకల నివారణ మందును ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పంట పొలాలను పరిశీలించి ,వరి పంటలో తెగుళ్ల యాజమాన్యం గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ పాల్గొన్న ఎంపీడీవో

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలో మంగళవారం నుండి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనునట్లు ఎంపీడీ వెంకటేశ్వరరావు తెలిపారు మండలంలోని కర్లపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ పాల్గొన్న ఎంపీడీవో చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఆధార్ తీసేందుకు ఈ నెల 12 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఎంపీడీవో తెలిపారు. అంగనవాడి కేంద్రాల పని వేళలో ఆధార్ కార్డు లేని వారి తల్లిదండ్రులు ఒకరు తమ చిన్నారిని అంగనవాడి కేంద్రానికి తీసుకొని వస్తే వెంటనే ఆధార్ కార్డులు తీయనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కామేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అంగన్వాడి సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

రైతుల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి-సత్యవాణి

విశాలాంధ్ర-అనంతసాగరం : రబీ సీజన్లో వరిపంట వేసిన రైతులు పంటబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లావ్యవసాయఅధికారి సత్యవాణి పేర్కొన్నారు. మంగళవారం అనంతసాగరం మండలంలోని రేవూరు, మినగల్లు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది. రేవూరు గ్రామంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో త్వరగా వెన్ను తీయటానికి గల కారణాలు, నివారణ మార్గాలను రైతులకు అవగాహన కల్పించారు. అనంతసాగరం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 92 టన్నులు, రైతు సేవా కేంద్రాల ద్వారా 620 టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శ్రీధర్ రెడ్డి, ఏడిఏ నర్సోజి, శేషగిరిరావు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు తుమ్మల లక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు టీవీ సుబ్బయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ప్రత్యేక కృషి చేస్తాం-మెటుకూరు

విశాలాంధ్ర-అనంతసాగరం :మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేకంగా కృషి చేస్తామని రాష్ట్ర వైఎస్ఆర్‌టిఏ కార్యదర్శి మెటుకూరు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో వైయస్సార్ టి ఏ క్యాలెండర్, డైరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ టిఏ రాష్ట్ర కార్యదర్శి మెటుకూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ టిఏ ప్రభుత్వ గుర్తింపు ఉందని ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చొరవ చూపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టిఏ జిల్లా ఉపాధ్యక్షులు సత్యాల డానియల్, మండల అధ్యక్షురాలు నీరుకట్టు శ్రీలత వైయస్సార్ టి ఏ సభ్యులు ఆదిశేషయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కిషోర్ వికాస ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం కిషోర్ వికాస ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం పి డిఓ, జలజాక్షి వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ బాలికల మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోర వికాస కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. బాలికలు మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులు బాల్య వివాహాల దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. 11,18 ఏళ్ళు నిండిన పిల్లలకు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వలంమన మెరుగుపరచడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని అన్నారు. బాలికలు హైస్కూల్ హెచ్ఎం వసంతకుమారి, జూనియర్ కాలేజ్ లెక్చరర్ శారదకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ రవణమ్మ, మడమనూరు సెక్టర్ సూపర్వైజర్ పద్మజ, సిహెచ్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తప్పనిసరి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 100 రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఏ ఆర్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు చేశారు. ప్రతి విద్యార్థి ఉదయం సాయంత్రం పూట జరిగే ప్రత్యేక తరగతులకు కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు ఉపాధ్యాయులచే సకాలంలో సిలబస్ పూర్తి చేయించుకునే బాధ్యత విద్యార్థులదే అన్నారు విద్యార్థుల సందేహాల నివృతికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులు నిర్వహించాలన్నారు సెల్ ఫోన్లు ఉపయోగించరాదన్నారు సంకురాత్రి పండుగ మూడు రోజులు తప్ప సెలవు దినములలో తరగతులు నిర్వహించాలన్నారు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నత స్థానంలో ఉంచేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులు మంచి మార్కులతో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-గుడ్లూరు : స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్య కర్తలతో సమావేశం, (ఆషాడే) కార్యక్రమం జరిగింది. వైద్యాధికారి పి.మారుతీ రావు సిబ్బందికి క్రింది ఆదేశాలు జారీ చేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతీ ఇంటిని సర్వే చేసి జ్వరాలు ఉన్న వారిని గుర్తించి వారికి మందులు వారి ఇంటి దగ్గర ఇవ్వాలని అవసరమైన వారిని చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి తరలించాలని, జ్వరాలు వ్యాప్తి చెందకుండా పంచాయతీ సిబ్బందితో కలిసి శానిటేషన్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని గ్రామం లలో గర్భవతులకు, చిన్న పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరగాలన్నారు. అందరు గర్భ వతులకు రక్త పరీక్షలు జరిపి, హెచ్ బి, తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్‌లు పీహెచ్ నందు ఇప్పిం చాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర రావు, హెచ్ఈఓ ఆరిఫ్, వరలక్ష్మి - పీహెచ్ ఎన్, ఏఎన్ఎంలు, ఎం.ఎల్. హెచ్.పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగర వైసీపీ మండల కన్వీనర్‌గా బిజీవేముల

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంత సాగరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బిజీవేముల పిచ్చిరెడ్డి పేరును ఖరారు చేస్తూ ఆత్మకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అధిష్టానానికి పంపారు. రెండు మూడు రోజుల్లో మండల అధ్యక్షులుగా పిచ్చిరెడ్డి, మండల కార్యవర్గం అధికారికంగా ప్రకటించనున్నారు. బిజీవేముల పిచ్చిరెడ్డి సొంత గ్రామం పాతాళపల్లి.

మినుము పంటలో పంటకోత ప్రయోగాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని చుండి, అయ్యవారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మినుము కోతలు జరుగుతూ ఉన్నవి మినుము అనంతరం నువ్వు పంట సాగు చేసుకుంటే లాభదాయంగా ఉంటుందని అలాగే ప్రస్తుతం నువ్వులు మార్కెట్లో రూ.13,000 నుండి 14,000వరకు మంచి గిట్టుబాటు ధర ఉంది. కాబట్టి మినుము అనంతరం నువ్వు పంట సాగు చేసుకోవలసినదిగా సూచించటమైనది కావలసిన విత్తనాలు నువ్వుల రకాలు వై ఎల్ ఎం 146 మరియు వై ఎల్ ఎం 66 రకాలు చిన్న పావని రీసెర్చ్ స్టేషన్ నందు అందుబాటులో ఉన్నవి కావలసిన రైతులు మీ గ్రామ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. అలాగే ఈ రబీలో సాగు చేసిన పంటలన్నీ ఈ పంట నమోదు చేయించుకోవలసినదిగా తెలియజేయడమైనది ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే సున్నా వడ్డీ పంట రుణాలు, అలాగే పంటల భీమా చెల్లించి ఉన్న రైతులకు పంటల బీమా పొందాలి అంటే ఈ పంట నమోదు తప్పనిసరి అన్నారు. మీ గ్రామ పరిధిలోని వ్యవసాయ ఉద్యానవన సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే అనంతరం చుండి గ్రామంలోని చెరువుపల్లి ప్రభాకర్ మినుము పొలంలో వ్యవసాయ సహాయకులు పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది రైతులతో కలిసి 5 లి 5 మీటర్లు మార్కింగ్ చేసుకొని దానిలో వచ్చిన దిగుబడిని ఇన్సూరెన్స్ కంపెనీ వారికి తెలియజేయడం జరుగుతుంది దాని ద్వారా భీమా చెల్లించిన రైతులకు పంటల భీమా పొందే అవకాశం ఉంటుందని పంట కోత ప్రయోగాల్లో వచ్చిన దిగుబలను బట్టి ఇన్సూరెన్స్ క్యాలిక్యులేషన్ జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పి.నాగరాజు, సిహెచ్ రవీంద్ర అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గుడ్లూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - గుడ్లూరు :మండలంలోని రావూరు,సాలిపేట, పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం . పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యసాయాధికారి బి. రవికుమార్ వరిలో కలుపు నివారణ గురించి మాట్లాడుతూ ప్రస్తుతం వరి వివిధ దశల్లో ఉంది. అయితే వరి పంటలో కలుపు ప్రధాన సమస్య. వరిలో వచ్చే కలుపుని సకాలంలో నియంత్రించకుంటే, దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుంది. అదే విధంగా తరచు పొలంలో వచ్చే కలుపును చేతితో నివారిస్తూ ఉండాలి. ఈ విధంగా వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు సమయానుసరంగా పాటిస్తే మంచి దిగుబడులు పొందడానికి అవకాశం ఉంటుంది. తదుపరి మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయం గుడ్లూరులో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయ కులకు పంటకోట ప్రయోగంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గుడ్లూరు రామకృష్ణ మండలంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, రైతులు పాల్గొన్నారు.

ఇండోసాల్ సోలార్ ఉద్యోగుల రక్తదానం

విశాలాంధ్ర- కావలి:కార్పొరేట్ సామాజిక భాద్యతగా తమ ఉద్యోగులు ప్రతీ సంవత్సరం రెండూ సార్లు రక్తదానం చేయాలనీ ముందుకు వచ్చారని చేవూరు గ్రామ పరిధిలోని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి సింహాద్రి హరీష్ పేర్కొన్నారు. మంగ ళవారం ఇండోసోల్ సోలార్ కంపెనీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరోజు శిబిరంలో 63 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సం దర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ మానవ జీవితంలో రక్తదానం ఒక ముఖ్య భాద్యతగా భావించాలని, రక్తదానంకు ప్రత్యామ్నాయ సేవ మరొ కటి లేదని, తమ కంపెనీ యాజమాన్యం రక్తదానాన్ని ప్రోత్సహస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కావలి డిపోలో ఆదర్శ ఉద్యోగులుగా రాణిస్తున్న మహిళలు

విశాలాంధ్ర-కావలి:కావలి డిపోలో మహిళా కండక్టర్లు ఆదర్శ ఉద్యోగులుగా రాణిస్తున్నారని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆర్టీసీ గ్యారేజ్‌లో ఉత్తమ ఉద్యోగుల అబినందన సభ జరిగింది. ఈ సందర్భంగా అయన డిసెంబర్ నెలలో కావలి డిపో కండక్టర్లకు నిర్దేశించిన బస్సు ఆదాయపు లక్ష్యంలో 106 శాతం సాధించి కె రమాదేవి ప్రథమ స్థానం, 105 శాతం సాధించి ఐ సునీత రెండవ స్థానం, 104 శాతం సాధించి కె సుభాషిణి తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు. పురుష కండక్టర్లతో పోటీపడి మహిళా కండక్టర్లు అత్యధిక బస్సు కలెక్షన్ సాధించడం పట్ల తానేంతో గర్వపడుతున్నానని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, సెక్యూరిటీ అధికారి కె కె రావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ , ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సైదాదుపల్లి,రావిగుంటపల్లిలో పొలం పిలుస్తుంది- సోము సుందరం

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని సైదాదుపల్లి రావిగుంట పల్లి గ్రామలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం జరిగిందని మండల వ్యవ సాయ అధికారి సోముసుందరం తెలిపారు.ఈ కార్య క్రమంలో భాగంగా రైతులకు వరినాట్లు వేసే టప్పుడు 2మీటర్లుకు 20 సిఎం కాలి బాటలు తీయవలెనన్నారు. వరి నాట్లుకు ముందు వరినారు కట్టలును కొసలు తుంచాలని దీని వలన కాండం తొలుచు పురుగునుని వారించవచ్చునన్నారు. తెగుళ్ళు నివారించటకు ఎకరాకు 25కేజీల పొటాష్‌ను తప్పనిసరిగా వాడవలెనని రైతులకు తెలిపినట్లు మండల వ్యవసాయ అధికారి సోము సుందరం తెలిపారు.

ఎంజిఎన్ఆర్ జిఈఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అమలుపై ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండు రోజులు పంచాయ తీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమీషనర్ శివ ప్రసాద్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ వుంటుంది. జనవరి నుండి జూన్ వరకు గ్రామాల్లో చేపట్టవలసిన పనులపై ప్రతీ ఫిల్డ్ అసిస్టెంట్‌కు పూర్తి అవగాహన కల్పించాలనె విడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపిడిఓ భవాని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏపిఓ సుబ్బా రాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లెప్రోసి కాలనీ వ్యాధిగ్రస్తులకు కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని రావిగుంట పల్లి నజరేత్ లెప్రోసి కాలనీ లో జీవనం సాగిస్తున్న లెప్రోసి వ్యాధిగ్రస్థులకు పిఎంఓ డాక్టర్లు గురవయ్య, ప్రశాంతి కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. 21 మందిని పరీక్షించి వారిలో 12 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. మరొక ఇద్దరికీ కేటరాక్ట్ ఆపరేషన్ అవసర మని గుర్తించి జిల్లా వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమం అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఖాదర్ వలి ఆధ్వర్యంలో జరి గింది.ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ మెడికల్ అధికారి డాక్టర్ సురేంద్ర బాబు,టిహెచ్ వార్డ్ వై ద్యాధికారిణి డాక్టర్. సునీత, వేపి నాపి వైద్యాధికారి డాక్టర్ సూర్య ధర్మేంద్ర, ఫిజియో థెరపిస్ట్ నరసింహులు, డిపిఎంఓ మోహన్ రావు, వేపినాపి హెల్త్ సూపర్వైజర్ జి.లింగమూర్తి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఏఎస్ హెచ్ ఏ లక్ష్మి, లెప్రోసి కాలనీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిస్టర్ సుపీరియర్, సిస్టర్స్‌పాల్గొన్నారు.

సంక్రాంతికి బెంగళూరు నుండి రాపూరుకి అదనపు సర్వీస్ :ఆర్టీసి డిపో మేనెజర్

విశాలాంధ్ర-రాపూరు:సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బెంగ ళూరు నుండి రాపూర్‌కి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం జనవరి నెల 10,11వ తేదీలలో ఏపీఎస్ఆర్టీసీ రాపూరు డిపో నుండి అదనపు సర్వీస్‌ని ఏర్పాటు చేసినట్లు రాపూరు ఆర్టీసి డిపో మేనెజర్ వై.అనిల్ కు మార్ తెలియజేసారు. బాస్ సర్వీస్ నెంబర్ 46325, ఈ సర్వీస్‌లో సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేయబడుతుందన్నారు. ఎటువంటి అదనపు చార్జీలు ఉండవు. కావున పరిసర ప్రాంత ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, అలాగే తోటి ప్రయాణికులకు తెలియపరిచారు. సురక్షితమైన, చౌకైన ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజెస్తున్నామని రాపూరు ఆర్టీసి డిపో మేనెజర్ వై.అనిల్ కుమార్ తెలియజెసారు.

పేద ప్రజల గుండె చప్పుడు విశాలాంధ్ర

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : పేద ప్రజల సమస్యల్ని వెలుగు లోకి తీసుకుని రావడం లో విశాలాంధ్ర దినపత్రిక అలుపెరుగని పోరాటం చేస్తోందని మాజీ కార్పొరేటర్ వందవాసి రంగా పేర్కొన్నారు. నెల్లూరులోని సంతపేటలో బియిడి కళాశాల సమీపంలో ఉన్న నాగేశ్వ రావు స్వీట్ బండి వద్ద మంగళవారం విశాలాంధ్ర కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ తమకు విశాలాంధ్ర దినపత్రికతో ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని తెలిపారు. టిడిపి నాయకులు తాళ్లూరి రాము,స్వీటు బండి నాగేశ్వరరావు మాట్లా డుతూ పత్రికలు వాస్తవాలను వెలికి తీసి ప్రజలకు చేరవేయాలని అన్నారు. విశాలాంధ్ర వాస్తవ దృక్పథం కలిగిన వార్తలు ప్రచురిస్తోందని కొనియాడారు. విశాలాంధ్ర కు తమ సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా శ్రీని వాసులు నాయుడు, జిల్లా నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షుడు మధు, విశాలాంధ్ర బ్యూరో దయా శంకర్, విలేకరులు రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలపై వైయస్సార్ పేరు తొలగించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడు నెలలు అవుతున్న నేటికీ ప్రభుత్వ కార్యాలయాల పై వైయస్సార్ పేరు కనిపిస్తోందని, తక్షణం వాటిని అధికారులు తొలగించక పోతే తానే బ్రష్,పెయింట్ తీసు కుని వచ్చి తొలగించడం జరు గుతుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మంగళవారం బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం లోని పైనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతపురం నందు విలేజ్ క్లినిక్ ని సందర్శిం చారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌పై వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ అని ఉండడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటి ఏడో నెలలో కూడా కొనసాగు తోందనిఈ విలేజ్ క్లినిక్ కి సంబంధించి భవనం పైన వైయస్సార్ విలేజ్ క్లీన్ అని చెప్పి పేరు అలాగే ఉందన్నారు. మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తానని చెప్పి వాగ్దానం చేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకొని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంకా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల పైన కావచ్చు, విలేజ్ క్లినికల్ పైన కావచ్చు ఇంకా వైయస్సార్ పేరు ఉందన్నారు. స్థాని కంగా ఉండే స్థానిక నాయకుల లోపమా లేక సంస్థలలో పనిచేసే సిబ్బంది ఆ బోర్డులని ఇంకా తొలగించకుండా అలాగే పెట్టుకున్నారంటే దానికి కారణం ఆ వాసన ఇంకా పోలేదా ,ఆ వాసనని పోగొట్టడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గం లోని 117 పంచాయతీల్లో ఎక్కడెక్కడ అయితే విలేజ్ క్లీనిక్‌లు ఉన్నాయో, సచివాలయాలు ఉన్నాయో, వైయస్సార్ అనే పేరు ఉంటే దానిని తొలగించాలని లేకపోతే నేనే పెయింట్ డబ్బా బ్రష్ పట్టుకొని క్లీన్ చేసుకుంటా రావాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మి నేని వాణి భవాని నాయుడు స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ ,స్థానికులు పెడకాల కిషోర్, మల్లికార్జున్ రావు, కృష్ణ, రామ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి :ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: ప్రభుత్వపాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజనం అమ్మ చేతి వంటను తలపించేలా వుండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. మంగళవారం కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా వున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఆమె భోజనం వడ్డించారు. విద్యార్థినులతో కలిసి భోంచేసారు. శుచి, శుభ్రత పాటించాలని ఆమె మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత విషయంలో రాజీ పడితే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. గ్రామీణ విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి కానీ వారి తల్లి తండ్రుల నుంచి కానీ ఫిర్యాదుల రాకుండా చూసుకోవాల్సిన మీదేనని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అప్పుడప్పుడైనా పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పర్యేక్షించాలని కోరారు. ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యమే ఆనవాయితీ.!

సచివాలయాలకు మొహమే చూడని సర్వేయర్, విఆర్వోలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో సచివాలయ సిబ్బంది పనితీరులో అలసత్వం కనిపిస్తోంది సమయపాలన పూర్తిగా దెబ్బ తినింది. మందలించే వారే లేకపోవడంతో విధులు కూడా మమ అనే విధంగా నిర్వహిస్తున్నారు.ఎప్పుడు చూసినా ఖాళీ కుర్చీలతో కార్యాల యాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా ఆత్మకూరు, వీరేపల్లి, భీమవరం, ఉలవపాడులోని రెండు మూడు సచివాలయాలు ఎప్పుడు చూసినా సిబ్బంది లేక వెలగలబోతున్నాయి. ఒక్క డిజిటల్ అసిస్టెంట్ మాత్రం సమయానికి రావాల్సి తప్పడం లేదు ఇక మిగతా ఎవరూ కూడా సమయపాలన పాటించకపోగా కనీసం మూమెంట్ రిజిస్టర్ లో కూడా ఎక్కడికి వెళ్తున్నారు ఏ సర్వేలు నిర్వహిస్తున్నారు. తెలియ రావడం లేదు. ముఖ్యంగా చెప్పాలంటే మండలంలోని 16 సచివాల యాలకు చెందిన వీఆర్వోలుగాని సర్వేర్లు గాని తమకు జీతం చెల్లిస్తున్న పంచాయితీ గడప మెట్లు కూడా తొక్కడంలేదు. నెలకు ఒకసారి వచ్చి టకటక సంతకాలు పెట్టుకుని ఎమ్మార్వో కార్యాల యంలో తీరికగా కూర్చొని తమకేదో ఎమ్మార్వో కార్యాలయం మాత్రమే రాసించినట్టుగా ప్రవర్తిస్తున్నారు. కొందరు సర్వేలు అయితే అసలు పంచాయతీ కార్యదర్శికి తమకు ఏ సంబంధం లేనట్టుగా వారు సెలవు పెట్టేది కానీ అసలు విధులకు హాజరయ్యేది కానీ హాజరు కానిది కానీ పంచాయతీ కార్యదర్శి పరిధిలోనే లేదు అనే లా ప్రవర్తిస్తున్నారు. అసలు ఈ విఆర్వోలు సర్వేర్లు పంచాయితీ పరిధికి వస్తారా లేక తాసిల్దార్ పరిధిలో ఉంటారా వీరితో పని ఉంటే సచివాలయానికి చేరుకోవాలా లేక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకోవాలా అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు ఎప్పుడు అడిగినా సర్వేర్లు తాసిల్దార్ కార్యాలయంలో ఉన్నాం అక్కడున్నాం ఇక్కడున్నాం చెప్పడమే తప్పితే వారికి కేటాయించిన సచివాలయంలో ఒక్క పూట కూడా సమయం గడపడం లేదు. కావున ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని సిబ్బంది నిర్వహణతో ఇబ్బంది పడ్డ ప్రజలు కోరుకుంటున్నారు.

ఆహా..! ఎంత హాయిలే.!!

విశాలాంధ్ర- కావలి రూరల్:పట్టు పరుపులు లేకపోయినా.. డబల్ కాట్ మంచాలు లేకపోయినా.. అంతకంటే చల్లటి గాలి వీచే ఏసి లేకపోయినా.. పకృతి సిద్ధంగా వచ్చే గాలిని స్వీకరిస్తూ.. కడుపునిండా తిని.. ఆప్యాయత అనురాగాలు పొంది.. “అమ్మ” లాలనలో తనివి తీర సేద తీరినట్లుగా.. ఆ పసి హృదయాలను లాలింప చేసే విధంగా అక్కడ అంగన్వాడి కేంద్రం దర్శన మిచ్చింది. స్వార్థం లేని, కల్లాకపటం తెలియని ఆ నిస్వార్థ పసి హృదయాలు కంటి నిండా కునుకు తీయటం చూస్తే ఆ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరికి మనస్సు ఆనంద డోలికల్లో తేలియాడుతుంది.. కంటినిండా నిద్ర లేని వాడికి ఎన్ని కోట్లు ఉంటే ఏమి లాభం!.. కంటి నిండా హాయిగా కునుకు తీసినవాడు అందరి కంటే సంపన్నవంతుడు, ఆరోగ్యవంతుడు. ఈ నీతి సూత్రం తెలియని వారికి ఏమి చెప్పినా ఈ “దృశ్యం”లో ఉన్న “మాధుర్యం” శూన్యమే కదా.. మనస్సును ఆహ్లాద పరిచిన ఈ సంఘటన కావలి మండలం తాళ్లపాలెం, జువ్విగుంట పాలెం పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లో సోమవారం ఈ దృశ్యం తారసపడింది.

నేటి నుండి చెన్ను బాలకృష్ణా రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని బోజ్జనపల్లి గ్రామంలో ప్రముఖులు కీ.శే. చెన్ను బాలకృష్ణా రెడ్డి వారిపేరు మీద మెమో రియల్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 8వ తేది బుధవారం నుండి నిర్వహిస్తున్నామని స్పాన్సర్ మూరంరెడ్డి వినయ్‌కుమార్ రెడ్డి తెలిపారు.మండలంలోని బొజ్జనపల్లిలో మాజీ ఎంపిపి కీర్తిశేషులు చెన్ను బాలకృష్ణా రెడ్డి పేరు మీద నియోజకవర్గ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ జనవరి 8వతేది బుధవారం నుండి 10 రోజులు నిర్వహిస్తామన్నారు.ఈ టోర్న మెంట్ 30 టీమ్‌లు పాల్గొంటున్నాయని ఒక్కొక్క టీమ్ ఎంట్రీ ఫీజు రూ.700లు అని తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10,116లు. ద్వితీయ బహమతి రూ.5,116లుగా నిర్ణయించామన్నారు.టోర్నమెంట్లో పాల్గొనే టీములకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

తెదేపా ఆత్మీయ సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి : టీడీపీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం వింజమూరులోని ఎస్‌వి కళ్యాణ మండపంలో బుధ వారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని మండల కన్వీనర్ చింతల బోయిన బయన్న ఓ ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజం౯వుతారని తెలిపారు మండల నాయకులు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు మహిళలు నాయకులు భారతీయ జనతా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో విజేతగా నిలిచిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి కళాశాల జట్టు

విశాలాంధ్ర- కావలి రూరల్:విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి జోన్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ స్థానిక విక్రమసింపురి యూనివర్సిటీ కళాశాల నందు నిర్వహించారు. ఈ ఫైనల్ కి జవహర్ భారతి కళాశాల జట్టు, విక్రమసింహపురి యూనివర్సిటీ కావలి కళాశాల వచ్చాయి. ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా కావలి క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సిద్దు విచ్చేసి క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా రాణించి మన రాష్ట్రానికి, దేశానికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కొనియాడారు. ముందుగా బ్యాటింగ్ చేసినటువంటి విక్రమసింపులు యూనివర్సిటీ కళాశాల జట్టు 15 ఓవర్లకి 110 చేయడం జరిగినది. చేజింగ్ చేసినటువంటి జవహర్ భారతి కళాశాల జట్టు15 ఓవర్లకి 105 రన్స్ చేశారు ఐదు రన్స్ తేడాతో విక్రమ సింహపూరి యూనివర్సిటీ కళాశాల జట్టు విజయం సాధించింది. విజయం సాధించినటువంటి జట్టుకు కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి ప్రొఫెసర్ టి వీరారెడ్డి రెడ్డి గారు బహుమతి ప్రధానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ మణికంఠ,పీడీలు శ్రీనివాసులు తిరుపాలు,సీనియర్ క్రీడాకారులు రమణయ్య భాస్కర రావు, కొండలు, తిరుమల పాల్గొన్నారు.